Andhra Jyothi

Hyderabad - Jul 22, 2014

| | | | |
|---|---|---|---|
| Page No: | 7 | Type: | Newspaper |
| Page Name: | n.a. | Language: | Telugu |
| Size: | 76 sq. cm | Circulation: | 92,789 |
| AVE: | INR 40,811 | Frequency: | Daily |

News monitored for: C K Birla
Title: 174 percent growth in HIL profits

## హెచ్ఐఎల్ లాభంలో

# 174 శాతం వృద్ధి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సికె బిర్లా గ్రూప్ కంపెనీ హెచ్ఐఎల్ లిమిటెడ్ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమ్మకాలు గణనీయంగా పెరగటంతో నికర లాభం ఏకంగా 174 శాతం వృద్ధి చెంది 31.32 కోట్ల రూపాయలకు చేరుకుందని కంపెనీ తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో నికర లాభం 11.41 కోట్ల రూపాయలుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ అమ్మకాలు కూడా 33 శాతం వృద్ధి చెంది 270 కోట్ల రూపాయల నుంచి 360.57 కోట్ల రూ పాయలకు చేరుకున్నాయి. తొలి త్రైమాసికంలో కొత్త మార్కెట్లకు విస్తరించటం, నూతన ఉత్పత్తుల విభాగాలను ఏర్పాటు చేయటం సహా వినూత్నమైన మార్కెటింగ్ కార్యకలాపాలపై దృష్టిని కేంద్రీకరించటంతో మెరుగైన ఫలితాలను రాబట్టుకోగలిగినట్లు హెచ్ఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అభయ్ శంకర్ తెలిపారు. ఫైబర్ సిమెంట్ రూఫింగ్ సొల్యూషన్స్‌లో కంపెనీ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ అయిన చార్మినార్ ఆస్బెస్టాస్ షీట్లను అంతర్జాతీయ స్థాయిలకు తీసుకువెళ్లటనమే కాకుండా మే నెలలో ఒక లక్ష మెట్రిక్ టన్నులను విక్రయించి రికార్డు సృష్టించినట్లు శంకర్ వెల్లడించారు.

HIL Limited
( Formerly Hyderabad Industries LTD )



© Andhra Jyothi
www.andhrajyothy.com